# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం

**కరీంనగర్, జూన్ 19 (ప్రజా మంటలు):** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా, రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్ గౌడ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, 2004 నుంచి పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్న రాహుల్ గాంధీ సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలతో మమేకమైన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, దేశానికి భవిష్యత్తులో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని పేర్కొంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఐక్యంగా పనిచేసి ఆయనను ప్రధానమంత్రి చేసే దిశగా ముందుకు సాగాలని అన్నారు. నేత ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే నాయకుడిగా రాహుల్ గాంధీ గుర్తింపు పొందారని, రాబోయే కాలంలో ఆయన ప్రధానమంత్రి అవుతారనే విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం సివిల్ హాస్పిటల్ చౌరస్తాలో నిర్వహించిన మరో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అర్షమల్లేశం రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మడుపు మోహన్, పులి ఆంజనేయులు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, వెన్నం రజిత రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి విక్టర్, నిహాల్, ఇమ్రాన్, దన్ను సింగ్, వసీం, షబానా మహమ్మద్, మాలోతు మహాలక్ష్మి, అహమ్మద్ అలీ, కపిల్ మాధవ్, ములకల కవిత, సుంకరి గణపతి, మన్నె జ్యోతి రెడ్డి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, స్వప్నశ్రీ, బత్తిని చంద్రయ్య గౌడ్, మూల జయపాల్, బండి శరణ్య, ముక్క భాస్కర్, గున్నాల రమేష్, ఫారూఖ్, గండి గణేష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకులు బందిపోట్లు - కల్వకుంట్ల కవిత




**పెద్దపల్లి, జూన్ 19 (ప్రజా మంటలు):** తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా సింగరేణి ప్రాంతంలో ఇసుక, మట్టి, బూడిద దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 'బాయిబాట' కార్యక్రమంలో భాగంగా సింగరేణి ప్రాంతాల్లో పర్యటించిన తాము కార్మికులు, రైతుల సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు, రైతు భరోసా, యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. డిపెండెంట్ ఉద్యోగాలు, ప్రాజెక్టుల అమలులో నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి కోసం ఎదురుచూస్తున్నారని, ఆ ప్రత్యామ్నాయంగా తెలంగాణ రక్షణ సేన ఎదుగుతుందని కవిత పేర్కొన్నారు.

## వర్షకొండ అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట





**ఇబ్రహీంపట్నం జూన్ 19 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వర్ష కొండ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ రెండులో శుక్రవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతలు,ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసాన్న, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొనుకంటి చిన్న వెంకట్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ మంచి ఆరోగ్యంతో ఉంటారని, క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండాలంటే ఇళ్లలో ప్లాస్టిక్ సంబంధించిన వస్తువులు వాడకూడదు అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొనుకంటి చిన్న వెంకట్, ఉప సర్పంచ్ జయ నర్సయ్య , వార్డు సభ్యులు రాకేష్, ఎం ఎల్ హెచ్ పి గణేష్, ఆశ కార్యకర్త వినోద, అంగన్వాడి టీచర్లు పద్మావతి, త్రివేణి, మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట



**గొల్లపల్లి జూన్ 19 ప్రజా మంటలు :** గొల్లపెల్లి సెక్టార్ -5, అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు బడి బాట ర్యాలీ అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ మూడవ నుండి నాలుగవ తరగతి పిల్లల అందర్నీ అంగన్వాడీలో చేర్చాలని అంగన్వాడీలో ఆటపాటలతో కూడిన విద్య అందించడం మరియు ప్రీస్కూల్ బుక్స్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నీరజ ఉప సర్పంచ్ బుచ్చయ్య వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్స్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు అల్పాహారం,పండ్లు పంపిణీ

### 30 చోట్ల ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**సికింద్రాబాద్,జూన్ 19 ( ప్రజామంటలు):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు శుక్రవారం సికింద్రాబాద్ డీసీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామ్‌గోపాల్‌పేట్ డివిజన్ జీరా లోని దివ్యాంగుల సంరక్షణ కేంద్రంలో సికింద్రాబాద్ డీసీసీ ప్రెసిడెంట్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సికింద్రాబాద్ డీసీసీ పరిధిలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిపారు. సికింద్రాబాద్ డిసిసి పరిధిలోని సికింద్రాబాద్, సనత్ నగర్,కంటోన్మెంట్, ముషీరాబాద్,జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిల్లో 30 చోట్ల రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి దీపక్ జాన్ ప్రసంగిస్తూ..దేశంలో రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణ కేవలం రాహుల్ గాంధీతోనే సాధ్యమవుతుందని అన్నారు. భారతదేశాన్ని మళ్లీ ప్రజాస్వామ్య, లౌకిక దేశంగా ప్రపంచానికి దిక్సూచిగా మార్చాలంటే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా డివిజన్ల అద్యక్షులు,డీసీసీ ఆఫీస్ బేరర్లు,నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం విద్యాబోధనకు పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

**గొల్లపల్లి జూన్ 19ప్రజా మంటలు** : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ గొల్లపెల్లి (అప్ గ్రేడెడ్) ఇంటర్మీడియట్ సీఈసీ విభాగం 2026- 25 విద్యా సంవత్సరానికి కేజీబీవీ గొల్లపెల్లి నందు ఇంటర్ సిఈసి విభాగంలో కామర్స్ మరియు ఎకనామిక్స్ సబ్జెక్టులకు గెస్టు ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి అర్హతలు: సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ బీఈడీ ఉత్తీర్ణత దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 26-నుండి 22- వరకు ఆసక్తి గల అభ్యర్థులు ధ్రువపత్రాల ప్రతులతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గొల్లపల్లి యందు ప్రత్యక్షంగా దరఖాస్తుచేసుకోగలరు. ప్రత్యేక అధికారిని ఎస్.ఓ-8328091819గొల్లపల్లి మండలం జగిత్యాల జిల్లా

## వృత్తి నిబద్ధతతోనే అధికారులకు గుర్తింపు



**సికింద్రాబాద్,జూన్ 19 ( ప్రజామంటలు):** వృత్తి నిబద్ధతతోనే అధికారులకు గుర్తింపు లభిస్తుందని గాంధీ ఆసుపత్రి టీఎన్జీవో నాయకులు అన్నారు. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ఇంచార్జీ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) పద్మిని ప్రియదర్శిని జన్మదిన వేడుకలను శుక్రవారం గాంధీ ఆసుపత్రి టీఎన్జీవో యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేకు కట్ చేసి ఏడీ పద్మిని ప్రియదర్శిని కి బర్త్ డే విషెస్ తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ గంటా ప్రభాకర్ యాదవ్,సెక్రటరీ ప్రసన్న ఆనంద్,నాయకులు ఖలీమ్,శ్రవన్ కుమార్,మక్సూద్,జనార్ధన్, సరళ,విజయలక్ష్మీ, సరిత,గోపాల్, సత్యనారాయణ,రహంబత్,రహీమ్,శ్రీనివాస్,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ



**భీమదేవరపల్లి జూన్ 19 (ప్రజా మంటలు) :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల మహిళా కాంగ్రెస్ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్రవంతితో పాటు కాంగ్రెస్ మహిళా నాయకులు సుహాసిని, స్నేహలత, మంజుల, సప్న, శారద, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

### ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి



**గొల్లపలి జూన్ 19ప్రజా మంటలు :** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు రేవేళ్ల లావణ్య శ్రీధర్ దంపతులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల స్వంతింటి కల నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసిన మంత్రి అడ్లూరి రాహుల్ గాంధీ కి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చెర్మన్ బీమా సంతోష్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాపల్లి గంగయ్య కార్యదర్శి జెల్లా అనిల్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్ మేకల స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.


## కేన్సర్‌కణాలు, కారకాలను గుర్తించడంలో ఆంకో పాథాలజీ కీలకం

### గాంధీ మెడికల్ కాలేజీలో రాష్ట్ర స్థాయి సదస్సు




**సికింద్రాబాద్,జూన్ 19 ( ప్రజామంటలు):** గాంధీ మెడికల్ కాలేజీలో టాటా మెమోరియల్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ సుమిత్ అగర్వాల్ బృందం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణపై వైద్యులకు, విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో అవగాహన కల్పించారు. మానవ శరీరంలోని వివిధ అవయవాలు, కణజాలాలలో వచ్చే మార్పులను మైక్రోస్కోప్ ద్వారా పరిశీలించి క్యాన్సర్‌ను ఎలా ఖచ్చితంగా నిర్ధారించవచ్చో వివరించారు. క్యాన్సర్ కణాలు,కారకాలను గుర్తించడంలో ఆంకో పాథాలజీ కీలకమని అన్నారు..ఇలాంటి సదస్సులు వైద్యరంగ అభివృద్ధికి, సరికొత్త పరిశోధనలకు ఎంతగానో తోడ్పడతాయని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇందిర ఈ సందర్భంగా పేర్కొన్నారు. గాంధీ పాథాలజీ హెచ్ఓడీ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, వైద్యులు సునేత్రి, సృజన,ఎంపీహెచ్వో వేణుగోపాల్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయిన భాస్కర్ సందిగ్ధం కవితా సంపుటి ఆవిష్కరణ




**సికింద్రాబాద్,జూన్ 19 ( ప్రజామంటలు):** ప్రముఖ కవి బోయిన భాస్కర్ రచించిన సందిగ్ధం కవితా సంపుటిని పద్మారావునగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సినీ గేయకవి మౌనశ్రీ మల్లిక్ ఆవిష్కరించారు. మూడు దశాబ్దాలుగా భాస్కర్ సమాజ చైతన్యానికి దోహదపడే రచనలు చేస్తున్నారని ప్రశంసించారు. అనంతరం భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంజీవ్ కుమార్, ముక్కెర సంపత్ కుమార్, ఇ. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రూ.1.07 కోట్లు కక్కిన ఎస్పీలు.. సీఎం ప్రజావాణితో బాధితురాలికి న్యాయం




**హైదరాబాద్, జూన్ 19 (ప్రజా మంటలు):** ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) స్థాయి అధికారులు మోసానికి పాల్పడిన ఘటనలో సీఎం ప్రజావాణి జోక్యంతో బాధితురాలికి న్యాయం జరిగింది. వరంగల్‌కు చెందిన చుంచు అరుణకు రావాల్సిన రూ. 1.07 కోట్ల మెస్ బిల్లులను ఇద్దరు ఎస్పీ స్థాయి భార్యాభర్తలు తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నట్లు విచారణలో తేలడంతో, ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించారు. చుంచు అరుణ 2024 ఫిబ్రవరి నుంచి నవంబర్ వరకు వరంగల్ మామునూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మెస్ కాంట్రాక్టు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన రూ. 1.07 కోట్లు ఆమె ఖాతాలో జమ కావాల్సి ఉండగా, ఇద్దరు ఎస్పీలు తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నారని ఆమె ఆరోపించారు. పలుమార్లు కోరినా స్పందన లేకపోవడంతో డీజీపీకి ఫిర్యాదు చేశారు. మధ్యవర్తుల హామీలతో ఫిర్యాదు వెనక్కి తీసుకున్నప్పటికీ, డబ్బులు చెల్లించకపోవడంతో ఏడాది క్రితం సీఎం ప్రజావాణిని ఆశ్రయించారు. సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి ప్రత్యేక చొరవతో ఈ వ్యవహారాన్ని డీజీపీ సీ.వి. ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ విచారణ చేపట్టగా, ఏసీబీ డీజీ చారు సిన్హా కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించారు. విచారణలో మెస్ కాంట్రాక్టుకు సంబంధించిన రూ. 1.07 కోట్లు చుంచు అరుణకు చెల్లించలేదని నిర్ధారణ కావడంతో, డీజీపీ ఆదేశాల మేరకు ఇద్దరు ఎస్పీలు ఆ మొత్తాన్ని బాధితురాలికి చెల్లించారు. శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన చుంచు అరుణ, తనకు న్యాయం జరిగేలా కృషి చేసిన సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి డాక్టర్ జీ. చిన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆనందభాష్పాలతో తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఆశీస్సులు పొందారు.

## హైదరాబాద్ మల్టీప్లెక్స్‌ల్లో ఫుడ్ సేఫ్టీ దాడులు



హైదరాబాద్ నగరంలోని పలు రెస్టారెంట్లలో ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో తీవ్రమైన ఉల్లంఘనలు వెలుగుచూడగా, అందుకు భిన్నంగా ప్రముఖ మల్టీప్లెక్స్‌లలోని ఫుడ్ కోర్టులు ఆహార భద్రతా ప్రమాణాలను మెరుగ్గా పాటిస్తున్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. శుక్రవారం నగరంలోని ప్రధాన మాల్స్‌లో ఉన్న సినిమా థియేటర్ల ఆహార విభాగాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. లులూ మాల్‌లోని సినీపోలిస్‌లో డస్ట్‌బిన్‌లకు మూతలు లేకపోవడం, ఫ్రీజర్‌లో ఉడికించిన పాస్తాను నిల్వ ఉంచడం వంటి చిన్నపాటి లోపాలు మినహా మిగిలిన ప్రమాణాలు బాగున్నాయని అధికారులు తెలిపారు. జీఎస్ఎం మాల్‌లోని ఐనాక్స్‌లో బర్గర్ బన్స్, చికెన్ టిక్కాకు సరైన లేబులింగ్ లేకపోవడం, నీటి నాణ్యత పరీక్షా నివేదికలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో యాజమాన్యానికి ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల గచ్చిబౌలి, మదీనగూడ, కొండాపూర్ ప్రాంతాల్లోని రెస్టారెంట్లపై జరిగిన తనిఖీల్లో బొద్దింకలు, నిల్వ ఉంచిన పాచిపోయిన ఆహారం, బూజు పట్టిన పదార్థాలు బయటపడిన సంగతి తెలిసిందే. ఆయా రెస్టారెంట్లతో పోలిస్తే మల్టీప్లెక్స్‌లలోని ఫుడ్ కోర్టులు మెరుగైన ప్రమాణాలను పాటిస్తుండటం సిని ప్రేక్షకులకు కొంత ఊరటనిచ్చే పరిణామ

